## పదవతరగతి ఉత్తమ విద్యార్థులను సన్మానించిన ఉపాధ్యాయులు నాగేంద్ర కుమార్.



నందవరం, శివసూర్య,జూన్16: కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలం కనకవీడు గ్రామంలోని గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువులో వెనకబడటానికి కారణం తల్లిదండ్రుల నిరక్షరాస్యత, పేదరికం ముఖ్య కారణం అటువంటి గ్రామాల్లో విద్యార్థులను ప్రోత్సహించేందుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కనకవీడు గ్రామానికి చెందిన గణిత ఉపాధ్యాయుడు నాగేంద్ర కుమార్ ప్రతి సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, జిరాక్స్ , ఎగ్జామ్ కిట్స్ అందిస్తూ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి ఉత్తీర్ణత లో ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారని , ప్రతి సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో 500 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు 2000/- రూపాయల నగదును అందిస్తూ వారిని సన్మానిస్తూ , ప్రోత్సహిస్తు న్నందుకు గ్రామ ప్రజలు నాగేంద్ర కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ 2025 -2026 విద్యా సంవత్సరం లో కూడా పదవ తరగతి పరీక్షా ఫలితాలలో కూడా 500 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు శిరీషమ్మ 532 , వీరేంద్ర 508, గీతాంజలి 505 మార్కులు సాధించారు..ఈ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు సార్ గారి ఆధ్వర్యంలో 2000 రూపాయల నగదును అందిస్తూ వారిని సన్మానిస్తూ తల్లిదండ్రులను అభినందించడం జరిగింది. ప్రతి సంవత్సరం విద్యార్థులను ప్రోత్సహిస్తున్న గణిత ఉపాధ్యాయుడు నాగేంద్ర కుమార్ ను ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అభినందించారు. కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ , రాము, శంకర్, విజయ్ కుమార్, గురు ప్రసాద్ , రాజశేఖర్ , రామాంజనేయులు, నాగరాజు , శ్రీనివాసులు మరియు గ్రామ ప్రజలు ఉరుకుందు , హనుమంతు , నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని బాలుడు మృతి: డ్రైవర్‌పై కేసు నమోదు, ఎస్సై మల్లికార్జున పరిశీలన



మంత్రాలయం,శివసూర్య(ప్రతినిధి)జూన్ 16:మంత్రాలయం మండలం చెట్నేపల్లి సమీపాన ఉన్న అభయ ఆంజనేయస్వామి దేవాలయం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడిని కర్ణాటక రాష్ట్రం మైసూరు జిల్లా కృష్ణరాజనగరానికి చెందిన వి.హరీష్ కుమారుడు కార్తీక్‌గా గుర్తించారు.వివరాల్లోకి వెళితే, కార్తీక్ తన కుటుంబంతో కలిసి మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నాడు. అనంతరం పంచముఖి ఆంజనేయ స్వామి, అప్పన్న ఆచార్యులను దర్శించుకునేందుకు బయలుదేరారు. మార్గమధ్యంలో చెట్నేపల్లి సమీపంలోని అభయ ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకుని, తిరిగి చీఎ-167 రోడ్డు దాటుతుండగా మంత్రాలయం నుంచి రాయచూరు వైపు వెళ్తున్న కర్ణాటక ఆర్టీసీ బస్సు (ఖా36 ఫ్ 1745) ఢీకొట్టింది. దీంతో బాలుడు తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.సమాచారం అందుకున్న ఎస్సై మల్లికార్జున సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుడి తండ్రి వి.హరీష్ ఫిర్యాదు మేరకు మంత్రాలయం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం. 36/2026, సెక్షన్ 106(1) దీచీూ కింద కేసు నమోదు చేశారు. రాయచూరు జిల్లా ఐబీ కాలనీకి చెందిన బస్సు డ్రైవర్ సంతోష్ షెంఖానేపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లికార్జున తెలిపారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## స్లేట్ స్కూల్ అధిక ఫీజుల దోపిడీ: ఎంఈవోకు వినతి, గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్



మంత్రాలయం,శివసూర్య,జూన్ 16:మంత్రాలయంలోని స్లేట్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తోందని, వెంటనే చర్యలు తీసుకుని పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి రాజేష్, పీఎస్‌యూ జిల్లా కార్యదర్శి సురేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పీడీఎస్‌యూ, పీఎస్‌యూ ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట "హశీఎఋశ్రీఅంఎ, గ్రాముఎవ, గ్రాతీశీస్త్రతీవంం" అని రాసిన బ్యానర్లు, జెండాలతో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంఈవో-2 కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్లేట్ పాఠశాలలో రూ.20 వేల నుంచి రూ.40 వేల వరకు ఫీజులు దండుకుంటున్నారని ఆరోపించారు. స్టేషనరీ ఫీజు, డ్రెస్ ఫీజు, అడ్మిషన్ ఫీజు అంటూ నానా రకాల పేర్లతో వసూలు చేస్తున్నారని, మండల స్థాయిలో ఉండి కార్పొరేట్ స్థాయి ఫీజులు తీసుకోవడం దారుణమన్నారు.పాఠశాలను పక్కా భవనంలో కాకుండా కంటైనర్లు, సిమెంట్ షెడ్లలో నిర్వహిస్తున్నారని, విద్యార్థులు వేడి తట్టుకోలేక అస్వస్థతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అనేకసార్లు విద్యాధికారులకు ఫిర్యాదు చేసినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని




విమర్శించారు. వెంటనే పెంచిన ఫీజులను తగ్గించి మండల స్థాయి ఫీజుల బోర్డును ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేష్, రాజు, నర్సప్ప, ప్రభుదాసు, అంజి, విజయ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మా పొలాన్ని కబ్జా చేసిన వారిని చట్టపరమైన చర్యలు తీసుకోండి ....

- రైతు రంగారెడ్డి ఆవేదన



నందవరం,శివసూర్య,జూన్ 16: నందవరం మండల పరిధిలోని కనకవీరుడు గ్రామంలో బనవాసి రంగారెడ్డి, నాగన్న మాట్లాడుతూ, 1962లో దేవర తాయప్ప 57 ఎకరాల 60 సెంట్లు 1972 నుండి నాగేశ్వరరావు 2015లో, 2024 లో రంగారెడ్డి ఐపీ ఆర్ నెంబర్ 17,4,34/24 డాక్యుమెంట్ మూడు సంవత్సరం అనంతరం వీరన్న గౌడ్ నారాయణ గౌడ్, శేషన్న గౌడ్ అజయ్ గౌడ్ చంద్రశేఖర్ గౌడ్ వెంకటేశ్వర్లు దస్తగిరి నల్లారెడ్డి సురేష్ లక్ష్మి ఈరమ్మ వీరు మాపై దుర్భాషలాడుతూ అక్రమంగా దౌర్జన్యం చేస్తూ 2024 సంవత్సరంలో పొలాన్ని దున్ని విత్తనాలు వేసుకున్నారు. మేము కూడా రైతులమే భూమిలో వేసిన విత్తనాలు చెడపడం మంచిది కాదని ఉద్దేశంతో ఆ సంవత్సరము పొలాన్ని వారికే వదిలేశామని తెలిపారు. 2026 సంవత్సరంలో కూడా పొలాన్ని దున్నినాము, అక్రమంగా రైతులు పొలాన్ని దున్ని పంట పొలం వేశారు. మా పొలాన్ని మేము దున్ని సాగు చేశామని తెలిపారు. మాకు ఇంజక్షన్ ఆర్డర్ అడంగల్ ఆర్వార్ డాక్యుమెంట్ రిజిస్టర్ పత్రాలు మా దగ్గర ఉన్నాయని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి నుండి 15 ఎకరాలు పొలాన్ని బనవాసి రంగారెడ్డి సర్వే నెంబరు 124 బి భూమిని ఆరున్నర లక్షలకు కొనుగోలు చేశామని తెలిపారు. మా పొలాన్ని కబ్జాకు గురి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని తెలిపారు.

## మా భూమిని మాకు ఇప్పించండి సారూ, తహశీల్దార్ కు మొర పెట్టుకున్న రైతులు..



నందవరం, శివసూర్య, జూన్ 16: మా భూమిని మాకు ఇప్పించండి సారూ అని నందవరం మండల తహశీల్దార్ కు రైతులు మొర పెట్టుకున్నారు. మంగళవారం కర్నూలు జిల్లా,నందవరం మండలం, చిలకడోణ గ్రామానికి చెందిన రైతులు వెంకటేశ్వర్లు, గురురాజు మాట్లాడుతూ మాకు హాలహర్వి గ్రామంలో మాకు వంశ పారంపర్యంగా తొమ్మిది ఎకరాల పొలం ఉందని,మా పొలం పక్కన ఉన్న వారు కల్లుకుంట తాయప్ప, కల్లుకుంట రాముడు, కల్లుకుంట శివరాముడు, విజయ్, పెద్ద లక్ష్మన్న, నారాయణ ప్రతి సంవత్సరం కొద్ది, కొద్దిగా ఆక్రమించుకుంటూ వస్తూ,యాభై సెంట్లు పొలం ను కబ్జా చేశారని బాధితులు గురురాజు, వెంకటేశ్వర్లు తెలిపారు.ఎన్నిసార్లు ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరిగిన న్యాయం జరగడం లేదని,చివరికి సర్వేయర్ వస్తుంటే కూడా ఆయన రాకుండా కబ్జా కు పాల్పడిన వారు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.లేదంటే మారణాయుధాలతో మాపైనే దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నందవరం మండల తహసీల్దార్ ను కలసి అక్రమంగా కబ్జా చేసిన మా యాభై సెంట్ల భూమిని, మాకు ఇప్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి కూడా చేశామన్నారు.తహశీల్దార్ కూడా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

## మండల ఇన్‌చార్జిలకు ఘన సత్కారంచేసిన జిల్లా అధ్యక్షులు చక్రవర్తిచార్యులు





గద్వాల, శివసూర్య, జూన్ 16:చక్రవర్తి చార్యులు ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా పరిధిలోని 12 మండలాల ఇన్‌చార్జిలను శాలువాలతో ఘనంగా సత్కరించి గౌరవించారు.ఈ కార్యక్రమంలో గట్టు మండలం ఇన్‌చార్జి ఆంజనేయులు, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు పులికంటి అశోక్, మల్దకల్ శ్రావణ్, ఐజ నాగరాజు, శేఖర్, వడ్డేపల్లి శివతో పాటు వివిధ మండలాల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ అర్చక సంఘం బలోపేతానికి మండల స్థాయి నాయకులు సమిష్టిగా పనిచేయాలని, అర్చకుల సమస్యల పరిష్కారానికి సంఘం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.

## సనాతన ధర్మ ఆధ్యాత్మిక ప్రసంగంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు



గద్వాల, శివసూర్య, జూన్ 16: ధూప దీప నైవేద్య అర్చక సంఘం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం తుమ్మలపల్లి గ్రామంలో నిర్వహించిన సనాతన ధర్మ పరిరక్షణ, గో సంరక్షణ, ఆధ్యాత్మిక అవగాహన కార్యక్రమంలో జిల్లా ఆచార్య సంపర్క్ ప్రముఖ్, అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి హిందువు బాధ్యత అని, గో సంరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని తెలిపారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నిషేధించి, పూర్వకాలంలో వాడిన వస్త్ర సంచులు, మట్టి పాత్రల వినియోగంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో సప్తాహ భాగవత కార్యక్రమం ముగింపు అపూర్వ ఘట్టం



గద్వాల, శివసూర్య, జూన్ 16: వికాస తరంగిణి ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయం లో నిర్వహించిన సప్తాహ భాగవత కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిసింది.ఏడు రోజుల పాటు భక్తి భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని వికాస తరంగిణి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భగవన్నామ స్మరణతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ముగింపు సందర్భంగా నిర్వహించిన సత్సంగ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగిందని జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యులు తెలిపారు.అదేవిధంగా, భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతూ భాగవత సత్సంగాన్ని అత్యంత ఇంపుగా నిర్వహించామని వికాస తరంగిణి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి వెల్లడించారు.

## వికాస తరంగిణి డీ.డీ.ఎన్.ఏస్. ఆధ్వర్యంలో చాలీసా విష్ణు సహస్రనామం



జోగులాంబ, శివసూర్య జూన్ 16 గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ భరత్‌నగర్ కాలనీలో వికాస తరంగిణి సభ్యులు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యుల స్వగృహంలో వికాస తరంగిణి, అర్చక సంఘం మరియు హెల్పింగ్ హాండ్స్ సభ్యుల ఆధ్వర్యంలో సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం, ఆంజనేయ స్వామి దండకం పారాయణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీమహావిష్ణువు మరియు ఆంజనేయ స్వామి వారి నామస్మరణలో మునిగిపోయారు. ప్రతిరోజూ చక్రవర్తి చార్యుల స్వగృహంతో పాటు శ్రీలేఖ కిరాణం ప్రాంగణంలో కూడా ఆంజనేయ స్వామి దండకం, హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించబడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, విష్ణు సహస్రనామం, హనుమాన్ చాలీసా మరియు ఆంజనేయ స్వామి దండకం పారాయణం చేయడం వల్ల మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక చైతన్యం, ధైర్యం మరియు దైవానుగ్రహం లభిస్తాయని పేర్కొన్నారు. భక్తులు నిత్యం భగవన్నామ స్మరణ చేయాలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని జీవితాన్ని ధన్యంగా మార్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు, అర్చక సంఘం ప్రతినిధులు, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## రేపల్లెలో "మన ఊరు -- మన గుడి" కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు



గద్వాల శివసూర్య, జూన్ 16: జోగులాంబ గద్వాల జిల్లా రేపల్లె మదన గోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన "మన ఊరు -- మన గుడి" కార్యక్రమంలో జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆలయ పరిసరాల్లో మొక్కలు నాటి తమ భక్తి, సేవాభావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేణుగోపాల స్వామి, ఆలయ కమిటీ సభ్యురాలు శకుంతలమ్మ, వీణ చక్రవర్తి, లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ దామోదర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

